MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

GHMC hmda Growing Global TS-bPASS

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

సోమవారం 20 -10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



పాఠకులు,ఏజెంట్లు,
ప్రకటనకర్తలు శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు

## సెలవు

దీపావళి పర్వదినం సందర్భంగా నేడు
క్రైమ్ మిర్రర్ కార్యాయానికి సెలవు మంగళవారం
సంచిక వెలువడదు పునర్దర్శన బుధవారం .



2లో

## కొనుగోలు దారులతో రద్దీగా మారిన మార్కెట్



# ప్రజా సేవలో కోమటిరెడ్డి నిరంతర పోరాటం..

- తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ తో ఎనలేని సేవలు.
- కోటి యాబై లక్షల సొంత నిధులతో కస్తూర్బా నిర్మాణం..
- అడుగడుగున రాజన్నకు జన నీరాజనాలు..
- ఏదో ఒక కార్యక్రమంతో అభివృద్ధికి సోపానాలు.
- యువతకు సూచనలు, విద్యతోనే భవిష్యత్తుకు వెలుగులు.
- మంత్రి పదవితో ప్రజలకు మరెంతో మేలు..

# విద్యపై రాజీ లేదు

- రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆర్థిక ఇంధన ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు
- అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య
- బోనకల్ మండలం లక్ష్మీపురంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించిన డిప్యూటీ సీఎం

6లో





# కొనుగోలు దారులతో రద్దీగా మారిన మార్కెట్

**మంచిర్యాల ,(క్రైమ్ మిర్రర్):** నేడు దీపావళి పండుగ సందర్భంగా వివిధ రకాల పూలు, పళ్ళు, కొబ్బరికాయల తో పాటు ఇతర పూజ సామాగ్రి కొనుగోలు చేయడానికి వచ్చిన ప్రజలతో మార్కెట్లు కిటకిట ఆడుతున్నాయి. మంచిర్యాల పట్టణ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా వారికి కావలసినవి కొనుగోలు చేయడానికి ఇక్కడికే వస్తుంటారు . జిల్లాలోని పలు పల్లె ప్రాంతాల నుంచి అలాగే స్థానికులైన చిరు , పెద్ద వ్యాపారులు దీపావళి పండుగకు కావాల్సిన బంతి, చామంతి ఇతర రకాల పూలు, అలాగే వివిధ రకాల దీపాలు, ఇతర సామాగ్రి తెచ్చి కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. పసుపు రంగు , ఆరంజ్ కలర్ లో ఉన్న బంతిపూలను కిలో 50 రూపాయల నుంచి వంద రూపాయలకు అమ్ముతున్నారు. అలాగే పూల రేట్లు కూడా భారీగా పెంచి అమ్ముతున్నారు. ఇక వివిధ రకాలలో ,వివిధ రూపాల్లో ఉన్న దీపాలను సైజును బట్టి ఒక దీపం ఖరీదు పది నుంచి 50 రూపాయలు, వంద రూపాయలు వరకు అమ్ముతున్నారు. అదేవిధంగా ఇంట్లో నోములు, గౌరీ పూజలు ఉన్నవారికి వారు చేసుకునే పూజలు చేసుకునే కావలసిన పూజా సామాగ్రి అయినా నోము దండలు, కుంకుమ ,పసుపు, విభూది ఉండలు,బుక్క గులాల్ ఇతర వాటిని 100 నుంచి 200 వరకు అమ్ముతున్నా కూడా కొనుగోలు చేసుకుని ఇళ్ళకు తీసుకెళ్తున్నారు. అలాగే పూజకు, గుమ్మాలకు ఉపయోగించే బూడిద గుమ్మడికాయ లను కూడా కుప్పలుగా పోసి అమ్ముతున్నారు. ఇక అరటిపండ్లు, జామ, యాపిల్స్ తదితర అన్ని రకాల పండ్ల ధరలు కోడా తక్కువేమీ లేవు .ఇవన్ని కూడా కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. ఇక చిన్న, పెద్ద, ముదుసలి అనే తేడా లేకుండా అందరికి ఇష్టమైన టపాకాయల షాపులను కూడా భారేగా ఏర్పాట్లు చేశారు . కిలో కు ఇంత అని అన్ని రకాల టపాసులు కలిపి అధిక ధరలకు భారీగా ఉన్నా , తప్పదు కాబట్టి కొనుగోలుదారులు కొని తీసుకేలుతున్నారు .ఏది ఏమైనా దీపావళి పండుగ ఒక రోజు ముందు నుంచే మంచిర్యాల పట్టణం లో సందడిగా మారింది.

# మద్యం షాపులలో దరఖాస్తుల గడువు పొడగింపు



**మంచిర్యాల ,(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం తో వైన్స్ టెండర్ల దరఖాస్తుకు గడువు ముగిసింది. అయితే ఇదే రోజు బీసీ జేఏసీ బంద్ కారణంగా, అలాగే బ్యాంకులకు కోడా సెలవుల కారణంగా చివరి రోజైన 18 నాడు టెండర్ వేయాలనుకున్న ఆశావాగులకు అవకాశం లేకుండా పోయింది. దాంతో చాలా చోట్ల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తి రావడంతో మరోసారి అవకాశం కల్పించాలని కోరిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ దరఖాస్తుకు మరో అవకాశం కల్పించారు. ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎక్సైజ డిపార్ట్మెంట్లకు ఆదేశాలు కూడా జారీ చేశారు.మద్యం షాపుల లైసెన్స్ కొరకు దరఖాస్తులను ఈనెల 23 వరకు స్వీకరించనున్నట్లు ఎక్సైజ్ శాఖ కమిషనర్ ప్రకటన కూడా విడుదల చేశారు. దాంతో ఈనెల 23న జరగాల్సిన మద్యం టెండర్ల డ్రా కార్యక్రమాన్ని వాయిదా వేసి ఈనెల 27 కు పొడిగించారు. గడువు తొలగింపుతో మరింత మంది ఆశావాహులు దరఖాస్తు చేసుకునే అవకాశం కలిగిందని చెప్పవచ్చు . అలాగే ప్రభుత్వానికి కూడా పెద్ద మొత్తంలో ఆదాయం కూడా పెరగనున్నది. ఇదిలా ఉండగా మంచిర్యాల జిల్లా లో దరఖాస్తుల వివరాలను ఒకసారి పరిశీలిస్తే మంచిర్యాల లో ఉన్న 73 షాపులో గాను చివరి రోజు వరకు మొత్తం 1600 దరఖాస్తులు వచ్చాయి. చివరి రోజు అనుకున్న శనివారం అర్ధరాత్రి వరకు దరఖాస్తులను స్వీకరించారు. గత నెల 26 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల వివరాలను గమనిస్తే మంచిర్యాల జిల్లా మొత్తం 65 దరఖాస్తులు ఈనెల 17 వరకు రాగా, ఈనెల 17వ తేదీన వచ్చిన దరఖాస్తులను ఒకసారి పరిశీలిస్తే ఓపెన్ టు ఆల్, గౌడ్స్ ఎస్సీ ఎస్టీలకు రేసేర్వేషన్ లకు కలిపి 433 దరఖాస్తులు వచ్చాయి. ఇక చివరి రోజు అనుకున్న 18 వ తేది శనివారం తెలంగాణ బీసీల బందు రోజు శనివారం రాత్రి పది గంటల వరకు వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు . శనివారం ఒక్కా రోజే మొత్తం 945 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా మొత్తంగా 73 షాపులకు గాను మొత్తం వచ్చిన దరఖాస్తులు 1600 గా ఎక్సైజ్ అధికారులు తేల్చారు. ఇప్పుడు గడువు పొడగింపు కారణంగా దీపావళి రోజు పండుగ సెలవు దినం కావడంతో, ఈనెల 21, 22, అలాగే చివరి తేదీ 23 సాయంత్రం వరకు మరో 2000 దరఖాస్తులు రావచ్చని ఎక్సైజ్ శాఖ అంచనా వేస్తోంది. ఈ జిల్లాలో బొగ్గుల ప్రాంతాలు ఉన్నాయి. కోట్లాది రూపాయల మందు అమ్మడు అవుతుంటుంది. బెల్లంపల్లి ,మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాల, శ్రీరాంపూర్ , ప్రాంతాల్లో ఇతర అన్ని రకాల ప్రజలు, కోల్ బెల్ట్ ప్రాంతాల్లో బొగ్గు గని కార్మికులతో వైన్ షాప్ లన్ని కలకలాడుతుంటాయి. కోట్లాది రూపాయల మందు విక్రయాలు ఎక్కువగా సాగుతుంటాయి. కాబట్టి ఆశావాహులైన దరఖాస్తుదారులు గడువు పొడిగింపు తో వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని భారీ స్థాయిలో మద్యం దరఖాస్తులను వేసే అవకాశాలు స్పష్టంగా కనబడుతున్నాయి. దాంతో ప్రభుత్వ ఖజానాకు ఈ ప్రాంతం నుంచి ఎక్కువ ఆదాయం వచ్చే అవకశాలు ఉన్నాయి .

# ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశాను

- పద్మల్ పూరి కాకో ఆలయంలో ప్రత్యేక పూజలు
- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**దండేపల్లి, (క్రైమ్ మిర్రర్):** పద్మల్ పూరి కాకో ఆలయా అభివృద్ధికి ఎంతో కృషి చేశామని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు అన్నారు. ఆదివారం దండేపల్లి మండలంని గుడిరేవు గ్రామంలో కొలువైన ఆదివాసీ ఆరాధ్య దైవం శ్రీ పద్మల్ పురి కాకో ఏత్మాసార్ ఆలయంలో ఏత్మాసార్ గుస్సాడి దర్బార్ ఉత్సవాలలో పాల్గొని, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించరు.అనంతరం దివాకర్ రావు మాట్లాడుతూ వారు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఆలయ అభివృద్ధి కి ఎంతో కృషి చేశారని తెలిపారు.గతంలో 32 లక్షల రూపాయలు ఆలయ అభివృద్ధి కేటాయించామని గుర్తు చేశారు. పద్మల్ పురి కాకో అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో దండేపల్లి మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ ,మాజీ వైస్ ఎంపీపీ పసర్తి అనిల్, నాయకులు రేణి శ్రీనివాస్, రమణయ్య(బుజ్జి),గుర్రాల నరేష్,ఎల్తపు సుభాష్,గొల్లపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాడీ బిల్డింగ్ పోటీలలో పతకాలు సాధించిన సింగరేణి కార్మికులు

**(క్రైమ్ మిర్రర్):** బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పతకాలు సాధించారు . మహారాష్ట్రలోని నాగపూర్ లో ఈనెల 14 నుండి 16 వరకు జరిగిన కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి కార్మికులు పత కాలు సాధించారు. 75 కిలోల విభాగంలో జనగామ మొగిలి రజత పతకం సాధించగా, పెసరి అర్జున్ 70 కిలోల విభాగంలో కంచు పతకం సాధించారు. పతకాలు సాధించిన వీరిని మంచిర్యాల , బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.







# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం కల్లుగీత కార్మిక సంఘం మండల 4 వ మహాసభ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములులతో పాటు జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య రాష్ట్ర నాయకులు మద్దెల రాజయ్య గాజుల ఆంజనేయులు పాల్గొన్నారు. మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షునిగా పబ్బతి మల్లేశం మండల ప్రధాన కార్యదర్శిగా పల్సం స్వామి గౌరవ అధ్యక్షునిగా రేకల లక్ష్మీనారాయణ మండల ఉపాధ్యక్షులుగా కొండూరు అంజయ్య పల్సం మచ్చగిరి పల్సం లింగం గంధ మల్ల గోపాల్ మద్దెల మారయ్య సహాయ కార్యదర్శిగా తలుపునూరు శంకరయ్య పబ్బు స్వామి బందారపు ధనంజయ నారగోని అశోక్ గంగాపురం లింగస్వామి కోశాధికారిగా జువ్వగానీ శ్రీకాంత్ కమిటీ మెంబర్లుగా గ్రామ సొసైటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. మండల ప్రధాన కార్యదర్శి పల్సం స్వామి మాట్లాడుతూ మండలంలోని గీత కార్మికుల సమస్యల పైన పోరాడుతామని గీత వృత్తి చేసే ప్రతి గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మొకు ఇవ్వాలని గీత కార్మికులందరికీ ఉచితంగా ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని ప్రతి సొసైటీకి తాటి ఈత చెట్లు పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని నందనములోని నీరా తాటి ఈత ఉత్పత్తుల ప్రాజెక్టు ప్రారంభించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గీత కార్మికులకు పెన్షన్ 4000 నాలుగు వేల



రూపాయలు ఇవ్వాలని కోరారు, అదేవిధంగా సొసైటీ సభ్యులందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలి అని ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి చనిపోయిన కార్మికునికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సొసైటీ అధ్యక్షులు కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు

- చల్లంపల్లిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం
- 300మందికిపైగా ఉచిత వైద్య పరీక్షలు పూర్తి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** కల్వకుర్తి నియోజకవర్గ పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలను అందిస్తున్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రధాన ఏజెండగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన



పేర్కొన్నారు కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని చల్లపల్లి గ్రామంలో వన్, హబ్ ఐక్యత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపులో చెల్లంపల్లి గ్రామం తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దాదాపు 300 మందికి పైగా శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. నిపుణులైన వైద్యుల బృందంతో సలహాలు, సూచనలతో పాటు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ నిరుపేద ప్రజల ఆరోగ్యం పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అందులో భాగంగానే ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఉచిత ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలతో ప్రతి కుటుంబానికి అందుబాటులోకి వెళ్తున్నామని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున క్యాంప్ సేవలు వినియోగించుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్విరామంగా కొనసాగుతాయని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెల్లడించారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దృష్టిలో ఉంచుకొని మా గ్రామంలో ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి మా ఆరోగ్యానికి సంబంధించి అవగాహన కల్పిస్తూ,





అవసరమైన సూచనలు చేయడంతో పాటు, ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా అందజేశారని,ప్రజల ఆరోగ్యం పట్ల విజన్ తో కూడిన కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చల్లపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చల్లా సురేందర్ రెడ్డి, చల్లా మాధవ రెడ్డి, గోసుల తిరుపతి రెడ్డి, పర్వతాలుయాదవ్, నాయిని నరేందర్, చల్లా అమర్నాథ్ రెడ్డి, మాలే శ్రీశైలం గౌడ్, గడ్డం వెంకటేష్, మర్ల శ్రీశైలం యాదవ్, పోతుగంటి అశోక్, మాలే రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 24న భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ జిల్లా కమిటీ సమావేశం

- జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**భువనగిరి, అక్టోబర్ 19(క్రైమ్ మిర్రర్):** ఈనెల 24వ తేదీన భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక



సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేదలు సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాలిస్తామని చెప్పి అమలు చేయడం లేదని, జిల్లాలో ఆరు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం కూడా తొలగిస్తామని చెప్పి నేటికీ తొలగించలేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా భూ సమస్య మరియు నిర్వాసితుల సమస్య ప్రధానంగా ఉన్నాయని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోతున్న రైతాంగం తో పాటు భూమి మీద ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీల కూడా నష్టపరిహారం ఇవ్వాలని ఉన్న వాటిని అమలు చేయడం లేదని అన్నారు. ఈ సమావేశంలో పై సమస్యలపై చర్చించి ఉద్యమ పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని జిల్లా కమిటీ సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని నర్సింహ కోరారు.

## ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేత



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** మండల పరిధిలోని తాండ్ర గ్రామానికి చెందిన బొల్లె ఎల్లమ్మ కు చెందిన ఇల్లు నిర్మాణం ఆర్థిక ఇబ్బందుల వల్ల నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గృహ నిర్మాణానికి స్థానిక టిఆర్ఎస్ నాయకుల ద్వారా 20 బస్తాలు సిమెంట్ అందజేశారు. బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వరయ్య, బలగం కేశవులు, రవి, శేఖర్ గౌడ్, యాకుబ్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుంకరి నరసింహ అనారోగ్యంతో బాధపడుతున్నారు అనే విషయం తెలిసిన వెంటనే వారిని పరామర్శించిన గుర్రం లక్ష్మారెడ్డి, వారి సౌజన్యంతో 5,000/ఐదు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్ మత్స్యగిరిగుట్ట డైరెక్టర్ కందుల శ్రీను సిరికొండ జాంగిర్ నోముల వెంకటేష్ కంభంపాటి రమేష్ కందుల మహేష్ మాద ప్రశాంత్ కందుల అంజయ్య కందుల శంకరయ్య గాడిపెల్లి రమేష్ కందుల అంజయ్య కందుల నరసింహ సుక్క బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.





## ధన్వంతరి వైద్య నారాయణ జయంతి వేడుకల్లో పాల్గొన్నఎమ్మెల్యే జీఎస్ఆర్

**భూపాలపల్లి, భూపాలపల్లి ప్రతినిధి:** ప్రాచీన వైద్య పద్దతుల ద్వారా ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవర్చుకోవచ్చని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు (జి.ఎస్.ఆర్) అన్నారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీ సింగరేణి స్టేడియంలో ధన్వంతరి వైద్య నారాయణ జయంతి ఉత్సవాలు నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు కురిమిళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ,నాయి బ్రాహ్మణుల కులానికి మూలపురుషుడు వైద్య నారాయణ అని,ఆయన చూపిన వైద్య మార్గదర్శకాలతో సమాజం ఆరోగ్యపరంగా ముందుకు సాగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంస్థాన్ గ్రామప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 19(క్రైమ్ మిర్రర్) :** చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవ శక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక. నేడు దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, చేసే ప్రతి పనిలో విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయామానంగా వెలుగొందాలని, ప్రతి ఇంట ఆనంద కాంతులు విరజిల్లాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి గ్రామ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా,ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో సకల దుఃఖాలను తొలగించి, సుఖ సంతోషాలను, సిరి సంపదలను తీసుకు రావడంతో పాటు, ఈ దీపావళి వెలుగులు విరజిమ్ముతూ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.



## రాకమచర్ల వెంకట దాసు జీవితము,సంకీర్తనల పై కార్యాచరణ..

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో జనవరిలో రాకమచర్ల వెంకట దాసు జీవితము,సంకీర్తనల పై సదస్సు నిర్వహించడం జరిగిందని అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు తలారి ఆశీర్వాదం అన్నారు.ఆదివారం పీరం చెరువు పాఠశాలలో కార్యాచరణను అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు తలారి ఆశీర్వాదం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ పరిసర ప్రాంతాలలోనే కాకుండా మహబూబ్ నగర్, సంగారెడ్డి ప్రాంతాలలో ఎక్కడ ఏ భజన కార్యక్రమం నిర్వహించిన రాకమచర్ల వెంకట దాసు సంకీర్తనలు మారు మ్రోగుతూనే వుంటాయని అన్నారు.అంత వాగ్గేయకారుని జీవితం, వారి సంకీర్తనలపై జాతీయ స్థాయి సదస్సు నిర్వహించడంతో చాల అభినందనీయం అన్నారు.ఆయన సంకీర్తనల గొప్పతనం,జీవిత విశేషాలు జాతీయస్థాయిలో ప్రచారం చేసే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ కార్యక్రమానికి శ్రీ అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక శ్రీకారం చుట్టి,దానికై ఉమ్మెంతల పీఠ ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ పీరం చెరువు పాఠశాలలో



ఈ కార్యక్రమం పై కార్యాచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంత సాహిత్య సాంస్కృతిక వేదిక వ్యవస్థాపకులు దోరవేటి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి,గౌరవ అధ్యక్షులు తుల్జారాం సింగ్ ఠాకూర్,సాంస్కృతిక కార్యదర్శి పసుల హనుమంతు,ఉమ్మెంతల పీఠ ప్రతినిధులు శ్రీనివాస శర్మ,బొబ్లాద్ రాఘవేంద్రా చార్యులు,అనంత సభ్యులు మజహరుల్లా అన్సారీ,సదీదుద్దీన్ అన్సారీ, తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికై కలం పట్టిన వారికి ధన్యవాదాలు

తెలంగాణ ఉద్యమ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్.

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సమాజ సమస్యలను వెలుగులోకి తేవడంలో, ప్రజల గళాన్ని పాలకులకు వినిపించడంలో, నిజాన్ని నిష్పక్షపాతంగా అందించడంలో పాత్రికేయులు పోషిస్తున్న సేవలను గుర్తిస్తు ఈ "ఆత్మీయ సన్మాన కార్యక్రమం" ను నిర్వహిస్తున్నామని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కునూరు సంజయ్ దాస్ గౌడ్ - సాత్విక దంపతులు కూతురు క్లింకార తో కలిసి పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ద్వారా సమాజానికై కలం పట్టిన జర్నలిస్టుల కృషిని గుర్తించి, వారికి మనసారా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ప్రజల కోసం కలం పట్టి నిజాన్ని వెలిబుచ్చే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులు. మీ సేవల గుర్తింపుకు మించి ప్రజల విశ్వాసానికి నిలువెత్తు ప్రతిరూపం. "ఈ రోజు మేము అభినందనలు తెలుపుతున్నది కేవలం వ్యక్తులకు కాదు, బాధ్యతతో నడిచే ఒక పుణ్య వృత్తికి." సత్యం కోసం ప్రయత్నించిన వారికి మనఃపూర్వక వినమ్రత పాత్రికేయుల ప్రతిభకు వందనం. జర్నలిస్టుల ఆత్మీయ సన్మాన కార్యక్రమం నేడు జరిగిన జర్నలిస్టుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మీడియా ప్రతినిధులను సన్మానించడం జరిగింది. సమాజ సమస్యలను ప్రజలకు చేరవేసే



బాధ్యతాయుత పాత్రలో పనిచేస్తున్న పాత్రికేయుల సేవలను గుర్తిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాత్రికేయులకు శాలువాలు, స్మృతిచిహ్నాలు మరియు అభినందన పత్రాలు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాటి మోహన్ రెడ్డి, మూడ వేణు మెండే వెంకన్న యాదవ్, రేగొండ వేణుమాధవ్, మూడ వెంకటాద్రి, చెన్నోజు చంద్ర శేఖర్, గుడ్లపల్లి వెంకన్న, పోకల కరుణాకర్, చికిలం మెట్ల మెహర్ బాబు, చెరుపల్లి శ్రీనివాస్, కూనూరు మధుగౌడ్ పాల రాకేష్, దేశగోని సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మార్చాలలో భక్తి శ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఆదివారం గ్యార్మీ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ గ్యార్మీ పండుగను హిందువులు, ముస్లింలు కలిసి కట్టుగా జరుపుకున్నారు. దర్గా వద్ద అన్నదానం నిర్వహించారు. గ్యార్మీ పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. ప్రతి ఏటా గ్యార్మీ పండుగను ఎంతో సంతోషంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామని గ్రామస్థులు తెలిపారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలని, ఇతరుల పట్ల





ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. వివిధ పార్టీల నాయకులు బ్బంగి ఆనంద్ కుమార్, దేశం వెంకట్ రెడ్డి, కాయితీ విజయ్ కుమార్ రెడ్డి, వట్టేపు కృష్ణయ్య, తలసాని లక్ష్మారెడ్డి, మదన్ మోహన్ రావు, నిజామోద్దీన్, తలసాని కృష్ణారెడ్డి, కడల మల్లేష్, సుధాకర్ రెడ్డి, యడ్మ శేషి రెడ్డి, భాస్కర్ రెడ్డి, కంకల శ్రీశైలం, దున్న భాస్కర్, తాంద్ర తిరుపతి, కమిటీ అధ్యక్షులు ఖాజామైనుద్దీన్, తాజుద్దీన్, నజీరోద్దీన్,ఖాదర్, నిజామోద్దీన్, గౌసుద్దీన్, షరీఫ్, సలీం, సికిందర్,పాండు,పోలే రవి, ఫక్రుద్దీన్, ప్రేమ్ కుమార్, రాజు, రాములు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెరుకు లింగం గౌడ్ జన్మదిన వేడుకలు.



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- బిఆర్ఎస్ జిల్లా నాయకులు, శివన్నగూడ మాజీ సర్పంచ్ చెరుకు లింగంగౌడ్ జన్మదిన వేడుకలను, ఆదివారం ఇందుర్తి గ్రామంలో పార్టీలకు అతీతంగా, పలు పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలువురు ఆయన చేత కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరితనాగేష్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అనంతల వెంకటేష్ గౌడ్, యాలాద్రి అశోక్ గౌడ్, నాయకులు మల్లిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, యాదగిరి గౌడ్, రఘు, మిద్ద వెంకటేష్, మౌలాలి, శివ శంకర్, పవన్, మైబు, రావుల వెంకటేష్, రమేష్, వివిధ నాయకులు పాల్గొన్నారు.

# కేఫ్ పై కప్పు కూలి ఇద్దరు మృతి

- ప్రారంభం రోజు వాటర్ ట్యాంక్ కూలి ప్రమాదం
- ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా కాఫీ కేఫ్ నిర్మాణం



చిట్యాల క్రైమ్ మిర్రర్: చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి గ్రామ శివారులో జాతీయ రహదారి 65 సమీపంలో నిర్మించిన బంకిట్ కాఫీ కేఫ్ లో ఆదివారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు వాటర్ ట్యాంక్ పూర్తిగా నింపడంతో రేకులు ట్యాంకు బరువు ఆపుకోలేక కూలిపోయింది మృతుల వివరాలు కేఫ్ యొక్క యజమాని తగుల వెంకన్న భార్య నాగమణి(వయస్సు32 సంవత్సరాలు), కొడుకు విరాట్ కృష్ణ (07 సంవత్సరాలు) ట్యాంక్ కుప్పకూలడం తో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే తల్లి కొడుకు మృతిచెందగా, వెంకన్న తల్లి పార్వతమ్మ, కూతురు నందిని ఆస్పత్రిలో చికిత్స కోసం కామినేని హాస్పిటల్ కు తరలించారు వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికుమార్ తెలిపారు






# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక, పహిల్వాన్ పురం, టేకుల సోమారం, సంగెం, వర్కట్ పల్లి గోకారం, జాలుకాలువ,నెమలి కాల్వ,లోతుకుంట, నర్సాయిగూడెం, వేములకొండ, దుప్పల్లి, నర్సాపురం, తుర్కపల్లి, వెలువర్తి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భూక్యా బీమా నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులకు ధాన్యాన్ని అమ్ముకొని మోసపోకుండా ఐకెపి కేంద్రాలలో ధాన్యాన్ని అమ్మి సరి అయిన లాభాన్ని పొందాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యంకు ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింట కు ఎ గ్రేడ్ కు రూపాయలు 2,389/ సాధారణ రకంకు 2,369/- పొందాలంటే రైతులు వరి ధాన్యంపై నాణ్యత ప్రమాణాలు పాటించాలని,తాలు లేకుండా ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అంజయ్య,మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు



తిరుపతమ్మ,కార్యదర్శి సంగీత,సిసిలు బాబు,రవీందర్,అశోక్, వయా గ్రామాల మహిళా మండలి అధ్యక్షులు కార్యదర్శులు, బుక్ కీపర్లు, సెంటర్ ఇన్చార్జిలు గీత వరమ్మ జంగయ్య, పావని,పద్మ, మల్లమ్మ, పాలెం ధనలక్ష్మి నిర్మల వసుమతి,, ఇందిరా, వైష్ణవి, అనురాధ రాజేశ్వరి లింగమ్మ రాధిక, తుమ్మల లావణ్య, జ్యోతి మేరీ పసల రాణి, పాల్వాయి మాధవి జయమ్మ సునీత, కాబట్టి అక్షిత, వేల్పుల కొమురవెల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఎంబిబిఎస్ విద్యార్థికి కొడాల ఆర్థిక సహాయం.



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన, డెంకని జానయ్య ఈశ్వరమ్మల కుమారుడు, నీట్ లో 416 మార్కులను సాధించి, స్టేట్ లో 3558 ర్యాంక్ ను కైవసం చేసుకున్నాడు. కొమరంభీమ్ ఆసిఫాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లో సీట్ వచ్చిన విద్యార్థినికి, నాయకులు కొడాల అల్వాల్ రెడ్డి చేయూతను అందించారు. తన వంతుగా 10వేల రూపాయలను విద్యార్థినికి అందించి, మానవత్వాన్ని చాటుకున్నారు. సామాన్య కుటుంబాలలో ఎంబిబిఎస్ సీటు సాధించడమే కష్టమనుకోవాలి, అలాంటి విద్యార్థికి ఆసరాగా ఉండాలనే ఉద్దేశ్యంతో, కొడాల తన సేవా గుణాన్ని చాటుకున్నారు. అల్వాల్ రెడ్డి సహాయానికి కుటుంబ సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న కొడాలను ప్రజలు అభినందించారు.

**రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల ఎన్నికల సంఘం పరిశీలకుడు మరియు తమిళనాడు ఎమ్ పి రాబర్ట్ బ్రూస్ ని మర్యాదపూర్వకంగా కలిసినా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు పిసిసి కార్యదర్శి యేల్మేటి అమరేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, అర్బన్ ఫైనాన్స్ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, ముదిరాజ్ కమిటీ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ - (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**



# అందరిని అబ్బురపరిచిన చిన్నారి సేవా గుణం..



మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):- మండలంలోని రాజపేటతండా గ్రామానికి చెందిన, మారగోని సుదీర్ మమత దంపతుల 5 సంవత్సరాల కుమారుడు, హిమాన్ష్ యాదవ్ చిన్న వయసులోనే తన సేవా గుణాన్ని ప్రదర్శించాడు. అప్పుడప్పుడు తన కిడ్డిబ్యాంక్ లో దాచుకున్న నగదును, నాదర్గుల్ లోని మాతృదేవోభవ మానసిక వికలాంగుల ఆశ్రమానికి డొనేట్ చేసాడు. తన చిట్టి చేతులతో అందరి మనసులను కదిలించేలా, తన దగ్గర ఉన్న డబ్బులను ఆశ్రమం వారికి అందించాడు. వయసు చిన్నదైనా మానవత్వం పెద్దదని నిరూపించుకున్నాడు. తన చిన్ని మనసుతో అందరికి ఆకర్శించాడు..

# నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ఆవిష్కరించిన తుమ్మల యుగంధర్

ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):ఖమ్మం లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ ఐన శ్రీనిధి ఎంక్లేవ్ వారి నూతన వెంచర్ నక్షత్ర టౌన్షిప్ బ్రౌచర్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి తనయులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు ఆవిష్కరించి శ్రీనిధి సంస్థ వారు అనేక ప్రాంతాల్లో వేసిన వెంచర్లకు మంచి స్పందన లభించిందని అలాగే కస్టమర్లకు మంచి ఆదాయం వచ్చే విషయంలో శ్రీనిధి వారి ఆలోచించి ఏ ఏ ప్రాంతంలో అభివృద్ధి కి అవకాశం ఉందో అక్కడ వెంచర్లు వేసి కస్టమర్లకు మంచి లాభాలు తెచ్చే విధంగా తమ ప్రణాళికను సిద్ధం చేసుకుంటారని ఇలాంటి వెంచర్లు ఖమ్మం మొత్తం విస్తరించి రియల్ ఎస్టేట్ లోనే ఖమ్మం జిల్లా మొదటి స్థానం లో ఉండాలని ఆకాక్షించారు. సంస్థ వారు డాక్టర్ తుమ్మల యుగంధర్ గారిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వర రావు మార్కెట్ యార్డ్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఏడుకొండలు శ్రీనిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వున్నం జగన్ సంక్రాంతి నాగేశ్వర రావు అక్కినేని పూర్ణ 15 వ డివిజన్ కార్పొరేటర్ రావూరి సైదాబాబు తాళ్లూరి గిరి పాల్గొన్నారు




# సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గౌ ఎఎ శ్రీ పీ వీ శ్రీనివాసరావు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ( టీఎంహెచ్డీ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవి శ్రీనివాసరావు ముందుగా అంబేడ్కర్ సెంటర్లో ఉన్న , అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి , అవగాహన సదస్సు హజర్కె ఆయన మాట్లాడారు . 2005లో ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం ప్రతి పౌరుడి చేతిలోని వజ్రాయుధం అని , ప్రతీ పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహనతో ఉపయోగించుకోవాలని కోరారు , సమాచార హక్కు చట్టం పై అన్ని శాఖలలో అవగాహన కల్పిస్తూ , భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన పౌరుల హక్కులను ఉపయోగించుకోవాలని కోరారు . అదేవిధంగా సమాచారం కోసం , సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి పౌరుడికి , పౌర సమాచార అధికారి నిర్ణీత గడువులోగ , సమాచారాన్ని అందజేయాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పియస్ రాష్ట్ర నాయకులు బానోత్ భద్రు నాయక్ , బీసి జెఏసీ జిల్లా నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ , మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెళ్ళురూ విజయ్ కుమార్ , మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ నాయకులు లింగాల రవికుమార్ , దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , బహుజన ఉద్యమకారుడు గర్జన , ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మరియు తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర , జిల్లా , నియోజకవర్గ నాయకులు మరియు సమాచార హక్కు చట్ట సమన్వయ కర్తలు పాల్గొన్నడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజాసేవ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ బద్రి నాయక్ , బీసీ జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణా యాదవ్ , మహాత్మ జ్యోతిరావు పూలే వ్యవస్థాపకులు పెళ్లూరు విజయకుమార్ మాల మహానాడు జిల్లా




అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ దక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజ్ , డిఎంహెచ్డీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేళ్లచెరువు కృష్ణ బాబు , టిఎంఆర్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు , బహుజన ఉద్యమకారుడు గర్జన ఎంఎంఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బెల్లంకొండ శ్యామల మాదిగ సామాజిక ఉద్యమకారుడు కిన్నెర ప్రవీణ్ టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న టీఎంహెచ్డీ జిల్లా అధ్యక్షులు దుప్పిల్లి శ్రీను టీఎంహెచ్డీ జిల్లా ఉపాధ్యక్షులు కనక పూడి వీరస్వామి మధిర నియోజకవర్గ బాధ్యులు బొడ్డు వెంకయ్య బాబు పాలేరు నియోజకవర్గ బాధ్యులు కొర్ని వెంకటనారాయణ ఇల్లందు నియోజకవర్గ బాధ్యులు మునగలేటి వీరస్వామి సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి ఆదూరి బాలకృష్ణ కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి , దుప్పటి బాబురావు హెచ్డి జిల్లా నాయకులు మంద కుమార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ తంబర్ల వెంకట కర్ణ అంబేద్కర్ నాగరాజు కిన్నెర శ్రీను మెట్టు నవీన్ కుమార్ ఆదూరి రామారావు ఆదూరి కృష్ణ ఆదూరి రాజ్ కుమార్ ఆదూరి మైనర్ బాబు ఆదూరి నాగార్జున ఆదూరి మధు ఆదూరి బాలకృష్ణ ఆదూరి రాము జొన్న గట్ల వంశీ ఆదూరి ధోని ఆదూరి నాగరాజు ఆదూరి అంజిబాబు వెంకన్న కనక రత్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు . తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రైటర్ సింగర్ ఫక్రుద్దీన్ సింగర్ కొమ్మురమ్మ సింగర్ పెద్దపాక విజయ్ రవి తదితరులు పాల్గొన్నారు .

# విద్యపై రాజీ లేదు



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** విద్య విషయంలో ఎటువంటి రాజీ లేదని, అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఆదివారం బోనకల్ మండలం లక్ష్మీపురం లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, నిర్మాణంలో ఎక్కడ రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ ను అనుసంధానం చేస్తూ నిర్మించే రహదారులపై అధికారులతో డిప్యూటీ సీఎం చర్చించారు. యంగ్ ఇండియా స్కూల్ కోసం సూచించిన ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణం కోసం ఉపయోగించే మెటీరియల్ విషయంలో కూడా ఎక్కడ రాజీ పడొద్దని తెలిపారు. నిర్మాణ పనుల్లో మరింత వేగాన్ని పెంచాలని అందుకు అవసరమైన కూలీలను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని గుత్తేదారులకు సూచించారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ దశలో ఉన్న పునాదులను దగ్గరుండి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా స్కూల్ కన్ స్ట్రక్షన్ ప్లాన్ ని డిప్యూటీ సీఎం పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న పాఠశాల ప్రాంగణాన్ని కలిగి తిరుగుతూ అధికారులతో కలిసి పరిశీలన చేశారు. విద్య అనేది భవిష్యత్తు తరాలకు మనం అందించే ఒక అతిపెద్ద ఆస్తి అని అన్నారు. తెలంగాణ బిడ్డలకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య విషయంలో ప్రజా ప్రభుత్వం ఎక్కడ రాజీ పడబోదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, మిషన్ భగీరథ ఎస్ఇ శేఖర్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి విజయచందర్, బోనకల్ మండల తహసీల్దార్ రమాదేవి, ఎంపిడివో రమాదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పశు తరలింపును అడ్డుకున్న పోలీసులు.



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** అక్రమంగా కబేలాలకు తరలిస్తున్న 78 ఆవులను, ఎడ్లను మర్రిగూడ పోలీసులు అడ్డుకున్నారు. మండలం పరిధిలోని అజ్జిలాపురం గ్రామంలో, ఆదివారం తెల్లవారు జామున, తిరుమలగిరి సాగర్ మండలం, గరికనేటి తండా నుండి మర్రిగూడ మండలం మార్గం ద్వారా, పశువులను కబేలాలకు తరలిస్తున్న క్రమంలో అజ్జిలాపురం వద్ద పోలీసులు వాటిని అడ్డుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు మెరుపు దాడి చెయ్యడంతో, పశువులను రక్షించగలిగారు. పశువులను తరలిస్తున్న వాహనాలను గుర్తించి, వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారుల సమక్షంలో కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి అన్నారు. పట్టుబడిన పశువులను వాటి రక్షణార్థం గోశాలకు తరలించారు.

# కానిస్టేబుల్ ను హత్య చేసిన నిందితుడు అరెస్ట్



**నిజామాబాద్ క్రైమ్ మిర్రర్ న్యూస్ :**నిజామాబాద్ లో రెండు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేసి పరారైన నిందితుడు రియాజ్ ను ఎట్టకేలకు నిజామాబాద్ పోలీసులు శనివారం పట్టుకున్నారు. నిందితున్ని పోలీసులు సినీ పక్కిలో సెజ్ చేసి పట్టుకున్నారు.రెండు రోజుల క్రితం కానిస్టేబుల్ ప్రమోద్ ను కత్తితో పొడిచి పరారైన నిందితుడు రియాజ్ ను నిజామాబాద్ నగర శివారులోని సారంగాపూర్ సమీపంలో శనివారం పోలీసులు అరెస్టు చేశారు.రోడ్డు పక్కన పాడుబడ్డ లారీ క్యాబిన్ లో నిందితుడు దాక్కున్నట్లు పోలీసులకు సమాచారం అందుకున్న పోలీసులు,డ్రోన్లతో అన్వేషిస్తూ అదుపులోకి తీసుకున్నారు.వరుస చోరీలకు పాల్పడుతున్న రియాజ్ ను సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ నిందితున్ని అదుపులోకి తీసుకొని బైక్ పై వెళు తుండగా...సడన్ గా కత్తితో దాడి చేశాడు.కానిస్టేబుల్ ప్రమోద్ ను చాతిలో పొడవడంతో,అతని మేనల్లుడు ఆకాష్,ఎస్సై విఠల్ ను గాయపరచి పారిపోయాడు.దీంతో ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న నిజామాబాద్ సీపీ సాయి చైతన్య నిందితుడు రియాజ్ ను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.రెండు రోజులుగా డ్రోన్లు,స్పెషల్ టీంలతో నిందితుడు రియాజ్ కోసం నిజామాబాద్ పోలీసులు గాలిస్తుండగా, శనివారం రాత్రి నిజంసాగర్ కెనాల్ సమీపంలో చిక్కినట్టే చిక్కి పారిపోయాడు.రియాజ్ ను పట్టుకోవడానికి ప్రయత్నించిన ఆసిఫ్ అనే యువకుడిపై రియోజ్ కత్తితో దాడి చేశాడు.ఇద్దరి మధ్య పెనుగులాటలో ఇద్దరికీ గాయాలయ్యాయి.వెంటనే అప్రమత్తమైన పోలీసులు తుపాకులు ఎక్కు పెట్టడంతో,నిందితుడు రియాజ్ దొరికిపోయాడు.దీంతో ఇద్దరినీ హాస్పిటల్ కి తరలించారు పోలీసులు.మరోవైపు రియాజ్ ను పోలీసులు ఎన్కౌంటర్ చేశారు అంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని నిజామాబాద్ కమిషనర్ కార్యాలయం ప్రకటించింది.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ**



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ప్రజలు తీనిని పూర్తిగా గ్రహించారని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతాగోపినాథ్ గెలుసు కోసం అధిష్టానం తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్ర యువ నాయకుడు, రాజేంద్రనగర్ రథసారధి, ముషీరాబాద్ శాసన సభ్యుడు ముఠా గోపాల్‌లకు షేక్‌పేట్ డివిజన్ ప్రచార బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. తద్వారా వారి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన అందులో బీఆర్ఎస్ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిషాన్, జమీల్, రమేష్, సపత్, శ్రీకాంత్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, శివ, తిరుపతి, బిందు, గోపిసాగర్, ఆనంద్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, ఆరిఫ్, బాబురావు, వసంత్, ప్రభు, ఆరిఫ్ మహ్మద్, సుమనళిని, దేవిప్రియ, రాములు, వెంకటేష్, శ్రీనివాస్, విగ్నేష్, ప్రభాకర్, బాలరాజు, కృష్ణా, యాదగిరి, కుంభగళ్ల ధనరాజ్, అందె లక్ష్మణ్‌రావు, జయరాం, రవీందర్, అశోక్‌కుమార్, మల్లేష్, పరమేశ్వర్, క్రాంతికుమార్, వెంకటయ్యమూర్తి, బొడ్డు శ్రీధర్, జై తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో సిస్టాల ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ ప్రారంభం

**ముఖ్యఅతిథులుగా పాల్గొన్న సినీనటులు**




**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ గోల్డెన్ టెంపుల్ సమీపంలో సిస్టాల ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్‌ను ఆదివారం ఎంతో ఘనంగా ప్రారంభించారు. సినీనటులు ఆలీ, బ్రహ్మానందం, శివాజీ, రఘుబాబు, కమెడియన్ ప్రవీణ్, జైల్ సూపరింటెంట్ దామర్ల కాళిదాస్, హీరోయిన్‌లు ఎస్తర్, దివిలతో పాటు ఇన్‌ఫ్లూయన్సర్ బెజవాడ బేబక్క(మధు), మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఆనందలహరి వెబ్‌సిరిస్ ఫేం హీరో అభిషేక్ బొడేపల్లి, దర్శకుడు సాయి వానపల్లి తదితరులు పాల్గొన్నారు. ఆలీ సిస్టాల స్కూల్ చైర్మన్ లోహిత్‌తో పాటు ఎస్తర్, బెజవాడ బేబక్కలతో కలిసి రిబ్బన్‌కట్ చేసి ప్రి స్కూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీనటుడు అలీ మాట్లాడుతూ ఈ స్కూల్‌ను చూస్తుంటే మళ్లీ చిన్నప్పటిలా లాగు చొక్కా వేసుకోని స్కూల్‌కి వెళ్లాలని అనిపిస్తుందన్నారు. నాకు చదువంటే ఎంతో గౌరవం. అందుకే ఎంతో కష్టపడి ఆరు భాషలు మాట్లాడడం నేర్చుకున్నానన్నారు. నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ మణికొండ లాంటి ఏరియాలో ఇలాంటి స్కూల్ ఏర్పాటు చేసినందుకు లోహిత్‌ను ఎంతగానో అభినందిస్తున్నామన్నారు. చిన్ననాటి నుంచే పిల్లలకు మంచి విషయాలు నేర్పిస్తే వారు జీవితానికి పునాది అవుతుందన్నారు. శివాజీ మాట్లాడుతూ నేను డిగ్రీ వరకు చదువుకున్నాను చదువు అయిపోయిన తర్వాత ఇంకొంచెం బాగా చదువుకుంటే బాగుండేది అనుకున్నాను. అందుకే నా పిల్లలకు ఒక్కటే చెప్తాను నేను సంపాదించిన మీకేం ఇస్తానో నాకు తెలియదు కానీ మీరు ఎంత చదువుకుంటే అంత చదివిస్తాను అని చెప్పాను. అందుకే పిల్లలు బాగా చదువుకోవాలని పెట్టిన సిస్టాల స్కూల్ యాజమాన్యానికి ముఖ్యంగా లోహిత్‌కి అభినందనలు తెలిపారు. సిస్టాల స్కూల్ ఫౌండర్, చైర్మన్ లోహిత్ మాట్లాడుతూ ఇంత మంది పెద్ద నటీనటులు, రాజకీయ నాయకులు, మీడియా పెద్దలు వచ్చి మా స్కూల్‌ని ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. మీ అందరి అభిమానంతో ఇలాంటి స్కూల్స్ మరో 50 వరకు పెడతానని అన్నారు.

# మానవత్వాన్ని చాటిన మానవ సేవా ప్రతినిధులు

**చిన్నారి వైద్యానికి ఆర్థిక చేయూత**

**ఒడిశా నుంచి కీలుగు సింహాద్రిరెడ్డి సైతం హర్షణి వైద్య ఖర్చుల మద్దతు**




**గండిపేట, (క్రైంమిర్రర్) :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీలో నివసిస్తున్న దాసరి ప్రశాంత్ గౌడ్, రజిని గౌడ్ దంపతులు తమ రెండున్నర సంవత్సరాల కుమార్తె దాసరి హర్షణి గౌడ్ అనారోగ్యంతో బాధపడుతుంది. వైద్య ఖర్చుల కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో చిన్నారి సంరక్షణకు మానవ సేవా – మాధవ సేవా ప్రతినిధులు గత నెలలో జ్వరం కారణంగా హర్షిణి అనారోగ్యంతో బాధపడగా, ఆమెకు తగిన వైద్య సహాయం అందించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రతినిధులను కోరారు. ఈ మేరకు ప్రతినిధులు హర్షణి నివాసానికి వెళ్లి రూ.7,600 చిన్నారి వైద్య ఖర్చులుగా అందజేశారు. ఒడిశా నుండి కీలుగు సింహాద్రి రెడ్డి తన వంతు సహాయం అందజేశారు, ఇది చిన్నారి వైద్య ఖర్చులు కొంత తగ్గించడంతో చిన్నారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సేవా ప్రతినిధులు మాట్లాడుతూ.. "హర్షణి వంటి చిన్నారి ఆరోగ్యం కోసం అందరి సహకారం అవసరమన్నారు. సమాజంలో చిన్నారుల ఆరోగ్యం మనందరి బాధ్యత అని, అవసరమైనప్పుడు ప్రతి ఒక్కరూ సహాయం అందిస్తే, ఇలాంటి సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. హర్షణి త్వరగా కోలుకోవాలని మనసారా కోరుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కీలుగు హేమలత, మంజుల, వజ్రమ్మ, అనిత, కీలుగు సింహాద్రి రెడ్డి, మడ్డల్ హేమలత పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు, అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్‌లకు బట్టలు, నగదు పంపిణి

**వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆయన సతీమణి సుజాతలు**





**గండిపేట(క్రైం మిర్రర్):** దీపావళి పండుగను పురస్కరించుకోని సేవలందిస్తున్న కార్మికులకు తమవంతు బాధ్యతగా ఆదుకోవడం జరుగుతుందని వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆయన సతీమణి సుజాతలు పేర్కొన్నారు. మణికొండ మున్సిపాలిటీ కౌన్సిల్ పరిధిలో వీధులను శుభ్రపరిచే మణికొండ మున్సిపాలిటీ కార్మికులకు, వెంకటేశ్వర కాలనీ అపార్ట్‌మెంట్‌లలో వాచ్‌మెన్‌లుగా సేవలు అందిస్తున్న కార్మికులకు నగదుతో పాటు బట్టలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడ హనుమాన్ దేవాలయం నుంచి శబరిమలై పాదయాత్రగా బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**గండిపేట(క్రైం మిర్రర్):** అయ్యప్ప స్వామి నామస్మరణతో పుప్పాలగూడ హనుమాన్ దేవాలయం మారుమోగింది. మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ హనుమాన్ దేవాయలం నుంచి శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనానికి మహాపాదయాత్రను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ స్వామి, రాము స్వామిలు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలధరించి పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ నెల 19వ తేదీ నుంచి వచ్చే నెల 29వ తేదీ వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందని అయ్యప్ప స్వామిని దర్శించుకోని వస్తారన్నారు. ఈ పూజల్లో గోపాల్ గురుస్వామి పాదయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా సేవలో కోమటిరెడ్డి నిరంతర పోరాటం..



## మండల స్థాయి క్రీడా పోటీలలో ఖోఖో విభాగంలో తిమ్మనగర్ పాఠశాల రెండవ స్థానం

**పిట్లం క్రైమ్ మిర్రర్:** పిట్లం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రెండు రోజుల క్రితం నిర్వహించిన అంతర్ పాఠశాలల క్రీడా పోటీలలో తిమ్మనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలు గర్ల్స్ ఖోఖో పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ ను కైవసం చేసుకుంటూ విజయ దుంబిక మ్రోగించి గౌరవ మండల నోడల్ అధికారి రమణారావు మరియు మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ చేతుల మీదుగా ట్రోఫీని అందుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.నారాయణ తెలిపారు.అథ్లెటిక్స్ రంగంలో కూడా 50 మీటర్ల పరుగు పందెంలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి అరవింద్ రెండవ స్థానంలో నిలచి సిల్వర్ మెడల్ ను,సరోజ అనే అమ్మాయి మూడో స్థానంలో నిలచి కాంస్య పథకాన్ని కైవాసం చేసుకొని విజయ పతాకాన్ని ఎగురవేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి నారాయణ తెలిపారు.మండల స్థాయి క్రీడలు ప్రారంభమైన మొదటిరోజు ప్రాథమికోన్నత పాఠశాలల నుండి తిమ్మనగర్ పాఠశాల మాత్రమే మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని ఉన్నత పాఠశాలలతో పోటీపడుతూ ఉన్నతాధికారులకు గౌరవ వందనం చేస్తూ అధికారుల ప్రశంసలను పొందడం జరిగిందని తెలిపారు.

## టీసీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా డా. కూరపాటి ప్రదీప్ కార్యదర్శి గా వీరేష్ గౌడ్

ప్రకటించిన తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ధరం గురువ రెడ్డి..



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** ఖమ్మం జిల్లా ప్రైవేట్ వైద్య రంగంలో తన విశేష సేవలతో ప్రముఖ వైద్యులుగా గుర్తింపు పొందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, న్యాయవాది, సమాజ సేవకులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటికి మరో ప్రతిష్టాత్మక ఘనత దక్కింది. డాక్టర్ ప్రదీప్ కుమార్ ను తాజాగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురవరెడ్డి ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ చందర్ రెడ్డి ఖమ్మం విచ్చేసి డాక్టర్ ప్రదీప్ ను వీరేశ్ గౌడ్ ను సత్కరించి అభినందించారు. హెచ్ సి ఎ లో జరిగిన అవినీతి, అక్రమాల గురించి డాక్టర్ విజయ చందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రికెటర్లను ప్రోత్సహించడానికి టిసిఎ ఎల్లప్పుడూ ముందుంటుందని గత 30 సంవత్సరాలుగా హెచ్ సి ఎ లో జరిగిన అవినీతిని ఖండించారు. ఇక నుంచి టి సి ఎ గ్రామీణ స్థాయి నుంచి క్రికెటర్లను ప్రోత్సహిస్తుందని పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా వారు చెప్పారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేసిన రాష్ట్ర సభ్యులందరికీ విజయ్ చందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు .వీరేష్ గౌడ్ మాట్లాడుతూ ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఖమ్మం జిల్లా టి సి ఎ ఖమ్మం క్రికెటర్ల సెలక్షన్ జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో, కోటి 50 లక్షల సొంత నిధులతో, నిర్మించిన మెరుగైన మౌలిక సదుపాయాలను, 9 నూతన తరగతి గదులను, 36 బాత్రూంలను, రెండు ఎకరాల ప్లే గ్రౌండ్ ను, ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మిరాజ్ గోపాల్ రెడ్డి దంపతులు కలిసి ప్రారంభించారు. పాఠశాలను సొంత నిధులతో, అత్యాధునిక హంగులాలతో నిర్మించిన భవనాలను ప్రారంభించడానికి వచ్చిన, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులను, కోలాటాలతో, నృత్యాలతో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు, సిబ్బంది ఘనస్వాగతం పలికారు. గుమ్మడికాయ కొట్టి తరగతి గదులను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మి ప్రారంభించారు. విద్యార్థినులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో పాటు కలిసి సహపంక్తి భోజనం చేసారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి దంపతులు మాట్లాడుతూ, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ మునుగోడు ప్రజలందరికీ, విద్య వైద్యం విషయంలోనే కాదు, ఏ సమస్య ఉన్నా కూడా పరిష్కరించడానికి, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ సిద్ధంగా ఉందన్నారు. మర్రిగూడ కస్తూరిబా పాఠశాల ఒక్కటే కాదు, మునుగోడు నియోజకవర్గంలో ఉన్న 18 రెసిడెన్షియల్ పాఠశాలలలో, ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు, బాగా కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు తెస్తూ, ఈ ప్రాంతానికి కూడా పేరు తీసుకురావాలి కోరారు. విద్యార్థులను ప్రోత్సహించడానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. నియోజకవర్గంలో తండ్రులు కోల్పోయిన ఎంతో మంది పిల్లలకు, పోస్ట్ ఆఫీస్ లో లక్ష రూపాయల డిపాజిట్ చేస్తూ సహాయం చేశారు. కస్తూరిబా గాంధీ విద్యాలయంలో చదివే విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో మొత్తం 18 రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయని, ఈ పాఠశాలలకు వచ్చినప్పుడు, విద్యార్థులు వాళ్ళ బాధలు చెబితే నాకు భాధేసిందన్నారు. ఆరోజే అనుకున్నానని, ఏదో ఒక చోట ప్రారంభించాలని, మర్రిగూడతో శ్రీకారం చుడతామని అన్నారు. కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పదివేల మందికి పరీక్షలు నిర్వహించామని, 1500 మందికి ఆపరేషన్లు చేయించామన్నారు. మునుగోడు ప్రజల తరపున కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్, కోమటిరెడ్డి లక్ష్మికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

### త్యాగానికి మారుపేరు మహిళలు

ఈ ప్రపంచంలో తల్లి ప్రేమను మించింది ఇంకేమి లేదని, ఇప్పటి విద్యార్థులే రేపటి మన భవిష్యత్తు, వీరికి ఎంత చేసిన తక్కువేనని అన్నారు. చదువుతోపాటు మానసిక దృఢత్వం, శారీరక వ్యాయామం చాలా ముఖ్యమని, చదువు విషయంలో పిల్లలపై ఎక్కువగా ఒత్తిడి తీసుకురాకూడదని సూచించారు. చదువుతోపాటు క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహనను, పెంపొందించాల్సిన బాధ్యత టీచర్లతో పాటు, తల్లిదండ్రులకు కూడా ఉంటుందన్నారు.

### మద్యం, డ్రగ్స్ తో యువత చెడిపోతున్నారు

యువత మద్యం, డ్రగ్స్ తో చెడిపోతున్నారని, అందుకే ఒకవైపు టీచర్లు, మరోవైపు పేరెంట్స్ పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. పిల్లల్ని తల్లిదండ్రులు అనుక్షణం పరిశీలిస్తూ ఉండాలని, ప్రతి విద్యార్థిపై టీచర్లకు సునిశిత పరిశీలన ఉండాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు,



కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మిగతా పాఠశాలలో కూడా మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అన్ని రంగాలలో ఆదర్శ నియోజకవర్గంగా, తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరం కష్టపడదామని పిలుపునిచ్చారు. ఇక్కడున్న మహాలక్ష్మి లందరికీ ముందస్తు దీపావళి శుభాకాంక్షలు అని విష్ చేశారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకొని, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. కస్తూరిబా బాలిక పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, 14 మంది సిబ్బందికి చాలా తక్కువ వేతనాలు వస్తున్నాయని, తన దృష్టికి తీసుకువచ్చారని త్వరలోనే పరిష్కార మార్గానికి కృషి చేస్తానన్నారు.

### సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా నెలకు 5వేలు..

ప్రభుత్వం సిబ్బంది వేతనాలు పెంచే వరకు, కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా, ప్రతినెల సిబ్బంది అకౌంట్లోకి, 5 వేల రూపాయల చొప్పున, 14 మందికి 70 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం ప్రజల బాగు కోసం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనే నేను నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని అన్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రాజన్నకు ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. మంత్రి పదవితో ప్రజలు మరింత సంతోషంగా ఉండేలా, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి చేస్తాడని ప్రజల నమ్మకం. కాంగ్రెస్ అధిష్ఠానం మరో సారి ఆలోచించి, కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారు.

## గ్రూప్ 2,3,4 లల్లో ఉద్యోగం సాధించాడు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన సంకి అరవింద్ గ్రూప్ 2 గ్రూప్3 గ్రూప్ 4 ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. గ్రూప్ 4లో కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్, గ్రూప్ 2 లో హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖలో సహాయ అభివృద్ధి అధికారిగా నియామకం అయ్యారు.గ్రూప్ 3లో ఉద్యోగం సాధించాడు. గ్రూప్స్ పరీక్షలలో విజయం సాధించి వివిధ హోదాల్లో ఉద్యోగం సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

